# నవభూమి

## జిల్లా అనుబంధం

21 సెప్టెంబర్,2024 శనివారం | పేజీలు:5

www.epaper.navabhoomi.in




## ఏపీలో సుస్థిర పాలనకు శ్రీకారం చుట్టిన

# సీఎం చంద్రబాబు

- 74 ఏళ్ళ వయసులో కూడా ఆయన కష్టపడుతున్నారు
- వందరోజుల కూటమి పాలనలో ఎన్నో విజయాలు
- వరదల వల్ల ఎదురైన కష్టాలను సమష్టిగా ఎదుర్కొన్నాం



**రెడ్డిగూడెం,సెప్టెంబర్ 20(నవభూమి):** ఏపీలో ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయ్యాయి. ప్రజలు కోరుకున్నట్టుగా వారి అభీష్టం మేరకు మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. ప్రజలకు ఇచ్చిన మాటే శాసనం...సంక్షేమం దిశగా అడుగులు పడుతున్నాయి.ప్రభుత్వ యంత్రాంగం పనితీరులో మార్పు వచ్చింది. ఇటీవల ప్రకృతి వైపరీత్యం, వరద విపత్తును ఎదుర్కొన్న తీరు ఇందుకు దర్పణం పడుతోంది. ఈ వంద రోజుల పాలనలోనే మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పరిశీలిస్తే అన్ని విషయాలు బోధపడతాయి. ఏపీలో సుస్థిరపాలనకు సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోని మహాకూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మైలవరం సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. వందరోజుల కూటమి పాలనలో ఏపీలో ఎన్నో విజయాలు సాధించినట్లు ఆయన వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వంలోని విధానాలకు, మహాకూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు గల వ్యత్యాసాన్ని స్పష్టంగా వివరించారు. రెడ్డిగూడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి రూ.22 కోట్లు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెడ్డిగూడెం మండలానికి రూ.5కోట్లను మంజూరు చేశామని అన్నారు.వంద రోజుల్లో ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని పేర్కొన్నారు. దీపావళి నుండి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పేదలకు పింఛన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇచ్చామన్నారు. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి అని అన్నారు.ప్రజావేదిక విధ్వంసంతో జగన్ గతంలో అరాచక పాలనకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు.ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా, వరదల వల్ల నష్టపోయిన బాధితులు, అన్నదాతల కుటుంబాలను కూడా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు పది రోజులు విజయవాడలో బస్ లోనే ఉండి వరద బాధితులకు సత్వర సహాయ చర్యలు చేపట్టారన్నారు. రెట్టింపు సహాయాన్ని అందించారన్నారు. 74 ఏళ్ల వయస్సులో సీఎం ప్రజల కోసం కష్టపడుతున్నారని అన్నారు.వరదల్లో పూర్తిగా నష్టపోయిన ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం ప్రకటించారని వెల్లడించారు. వరదల్లో పంటనష్టం ఎకరాకు 2వేల నుంచి రూ.10 వేలకు పెంచారని అన్నారు.వరదల్లో చనిపోయిన వారి కుటుంబాల ఒక్కొక్కరికి తక్షణమే రూ.5 లక్షలు చెల్లించినట్లు వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో లైన్ మెన్ చనిపోతే రూ.32.25.లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం, పిల్లల చదువులకు ప్రతి ఏడాది సొమ్ము కూడా వెంటనే అందజేసినట్లు పేర్కొన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలకు లక్షల ప్యాకెట్లలో 15 రోజుల పాటు మూడు పూటల ఆహారం, పాలు, బిస్కెట్లు, పండ్లు విస్తృతంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 75 వేల నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు బాధితులకు సేవాలందించారని పేర్కొన్నారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వరద బాధితులకు పునరావాసం కల్పిస్తే ఇప్పటివరకు కనీసం ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదని, కొటికలపూడిలో వృద్ధుడు చనిపోతే కనీస ఆర్థిక సాయం కూడా చేయలేదన్నారు.కొండపల్లి శాంతినగర్-కవులూరు గ్రామాల మధ్య నిద్రాహారాలు మాని బుడమేరుకు ఏర్పడిన గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చివేసి, బెజవాడ ముంపు నుంచి ప్రజలను రక్షించినట్లు పేర్కొన్నారు. సీఎం తో పాటు మంత్రులు నారా లోకేష్ , నిమ్మల రామానాయుడు ఈ పనులు స్వయంగా పర్యవేక్షించారన్నారు. చెరువులకు గండ్లు పూడ్చివేత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టామన్నారు.గత ప్రభుత్వంలో మీట నొక్కితే డబ్బులు పడితే చాలు అన్న చందంగా పాలన కొనసాగిందన్నారు. కానీ ఏపీలో పరిశ్రమలు నెలకొల్పితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.గత ప్రభుత్వంలో ప్రతిపక్షనేతలను వ్యక్తిగతంగా దూషించి తిడితేనే పదవులు లభించాయన్నారు. కానీ మహాకూటమి ప్రభుత్వం కష్టపడి పనిచేసే వారికే పదవులను ఇస్తుందన్నారు. వరద బాధితులకు కష్టపడి సేవలందించినందుకు మంత్రి నారా లోకేష్ తనను అభినందించారన్నారు. దీంతో తాను పడ్డ కష్టమంతా మర్చిపోయానన్నారు.వందరోజుల పాటు సుస్థిరమైన, నిలకడైన పాలన అందించారని, ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి మూడు స్థానాల్లో స్థానం సంపాదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన

# ప్రజానేత దేవినేని రమణ

- పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించి
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానేత దేవినేని రమణ
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**గొల్లపూడి, సెప్టెంబర్ 20(నవభూమి):** ప్రజా శ్రేయస్సుకోసం పని చేయడంలో సోదరుడు దేవినేని వెంకట రమణ ఇచ్చిన స్ఫూర్తి తనకు ఎప్పటికీ ఆదర్శం అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో దేవినేని వెంకటరమణ 68వ జయంతి సందర్భంగా స్థానిక నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వర్గీయ దేవినేని రమణ గారు 1994 లో నందిగామ నియోజకవర్గం చందర్లపాడు లో కబడి వాలీబాల్ పోటీలతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1982 లో అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుండి 94 లో శాసనసభ్యుడుగా పోటీ చేసేవరకు కార్యకర్తగా నాయకుడిగా పనిచేశారు. చివరి భూములకు సైతం నీరు అందించాలని నాగార్జునసాగర్ కాలవల మీదే నిద్రించి జిల్లా యంత్రాంగాన్ని కాలవల మీద తిప్పి పూడిక తీయించి పనులు చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిగా నందిగామ నియోజకవర్గంలో కంచికచర్ల మండలం వేములపల్లి లో జన్మభూమి శ్రమదానం కార్యక్రమాలకు వచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో అనతి కాలంలోనే విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రమణ విద్యాశాఖ పై తనదైన ముద్రవేశారు. రమణ మరణానంతరం శాసనసభ్యుడిగా, మంత్రిగా నందిగామ, మైలవరం నియోజకవర్గాలలో పని చేశానంటే దానికి కారణం దేవినేని వెంకట రమణ వేసిన పునాది.ఎన్టీ రామారావు ప్రోత్సహించి నందిగామ శాసనసభ్యునిగా రమణ కి సీటు ఇవ్వడం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగింది. తరువాత సీనియర్ అడ్వకేట్ తంగిరాల ప్రభాకర్ రావు ని ప్రోత్సహించడం ఆయన ఎమ్మెల్యేగా పనిచేయడం .. తదనంతరం తంగిరాల సౌమ్య ఈరోజుకి శాసనసభ్యురాలుగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుని మర్యాదపూర్వకంగా కలిసిన వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు



**విజయవాడ, సెప్టెంబర్ 20(నవభూమి):** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని విజయవాడ వెస్ట్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ.సీ.పీ) ఎన్.ఎస్.వి.కె దుర్గారావు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ శాంతిభద్రతలను పరిరక్షించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆయనకు సూచించారు.

## తోలుకోడులో కూటమి ప్రభుత్వం వంద రోజుల పండుగ



**తోలుకోడు, సెప్టెంబర్ 20(నవభూమి):** మైలవరం మండలం తోలుకోడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం నిర్వహించారు. గ్రామ యువ నాయకులు దవులూరి సురేంద్ర కుమార్ సూచనల మేరకు గ్రామంలోని కూటమి నాయకులు, సచివాలయం ఉద్యోగులు, ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

## గ్రామ గ్రామాలలో కూటమి ప్రభుత్వ వందరోజుల పండుగ

### మైలవరం నియోజకవర్గం
### చిన్న నందిగామ గ్రామం
### ఇది మంచి ప్రభుత్వం

**చిన నందిగామ, సెప్టెంబర్ 20(నవభూమి):** తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ మరియు బీజేపీ పార్టీ కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో గ్రామంలో కూటమి ప్రభుత్వ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు కూటమి శ్రేణులు మరియు సచివాలయం సిబ్బంది తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ తెలుగుదేశం పార్టీ , చిన నందిగామ శ్రేణులు దన్యవాదాలు తెలియచేసారు.



### సంక్షోభంలో సంక్షేమం వైపు కూటమి ప్రభుత్వం

# అభివృద్ధి లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు









**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధిలో ఈ రాష్ట్రం మంచిది కార్యక్రమంలో సంక్షోభంలో ను సంక్షేమం సాధించి వందరోజుల లోనే అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానాలన్ని అమలు చేసి ప్రజల మన్నలను పొందిన మంచి ప్రభుత్వం అని అమలాపురం ఎం ఎల్ ఏ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో ఉప్పలగుప్తంలో మధుర నరసింహమూర్తి గృహం వద్ద కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వందరోజుల పండుగ కార్య క్రమంలో ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ ఆర్ధిక ఇబ్బందులున్నప్పటికి సంక్షోభాన్ని ఎదురీడి ప్రజలకవసరమైన పనులను వందరోజుల లో చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వందరోజుల లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రణాళికను వివరించారు. త్వరలో పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఆర్బన్ ఏరియాలో రెండుసెంట్లు స్థలాలు ఇవ్వడం జరుగుతుందని గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వ నున్నట్లు ఆయనవెల్లడించారు.వందరోజుల అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు అంద జేసారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సెక్రెటరీ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి మెట్లరమణబాబు, అల్లాడి సోంబాబు, దేశం శెట్టి లక్ష్మీనారాయణ,దెందుకూరు సత్తిబాబు రాజు, ఆకేటి పెద్ద బొర్రా ఈశ్వరరావు,పోలమూరి ధర్మ పాల్ , మల్లుల పోలయ్య, మంద గద్దయ్య, ఈతకోట నాగేశ్వరరావు, రాజులపూడి భీముడు, లంకె భీమరాజు,సర్పంచ్ కడిమి చిన్నవరాజు, కర్రి దత్తుడు, నాగులపల్లి పాపయ్య రాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, చిక్కం వెంకటకృష్ణ, చీకట్ల యేసు,పెయ్యల దుర్గారావు, రవణం మధు, గొల్ల కోటి సత్తిరాజు చిక్కం భీముడు, చిక్కం ఉమేష్, నామాడి తారక్, చిక్కం సూర్యమోహన్ వార్డు సభ్యులు చిక్కం రాము, చిక్కం ప్రసాద్ ,మధుర సత్యనారాయణ,ఆకుల సూర్యనారాయణమూర్తి మధుర ప్రతాప్, గాలి దేవర సురేష్, సలాది శ్రీనివాసరావు,ధోనిపాటి అశోక్ ,అర్ధాని శ్రీనివాసరావు, చీకట్ల నాని, కుంచే రాజేష్, కొంచె మోహన్, జెనిపెల్లి ప్రవీణ్, తాళ్ల నాగరాజు, అధికారులు ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తప్పు చేస్తే తాట తీస్తా...!








**రేణిగుంట,సెప్టెంబర్20(నవభూమి):** ఖబర్దార్ తప్పు చేస్తే తాట తీసే ప్రభుత్వం వచ్చింది అది ఏ పార్టీ వారైనా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు అవ్వడంతో శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి తారకరామా నగర్ లో ప్రజా వేదిక సభ పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ప్రజా వేదిక కార్యక్రమం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేణిగుంట, తారకరామా నగర్,ను అధునాతన పద్ధతిలో మార్పు చేయడమే మా పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు.రోడ్లు,వీధిదీపాలు,నీటి సమస్యలు,డ్రెయినేజీ సమస్యలను త్వరగా అభివృద్ధి చేయమని పంచాయితీ అధికారులకు ఆదేశాలను జారి చేశారు.పోలీసులు కూడా సమస్యంటు మీవద్దకు వచ్చిన సామాన్యులను కూడా గౌరవంగా పలకరించి వారి సమస్యలను తీర్చాలన్నారు.రేణిగుంట మండల పరిధిలో జరిగినటువంటి భూ కబ్జాలకు సంబంధించి ప్రత్యేక ఖమిటి ను నియమించడం జరిగిందన్నారు.భూకబ్జాలకు పాల్పడిన వారిలో తమపార్టీ వారు ఉన్నాకూడా ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.67 లక్షల ఎంపి నిధులతో స్మశానవాటికలను మరమత్తులు చేస్తాం అన్నారు.పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించాం అన్నారు . రానున్న రోజుల్లో రేణిగుంట,ఏర్పేడు లో కూడా క్యాంటీన్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తారకరామ నగర్ లో సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఈ ఓ పి ఆర్ డి రత్నమ్మ, మండల పార్టీ నాయకులు ముని చంద్రారెడ్డి, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం రెడ్డి, పుష్ప నాదం, నాదముని రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో రాస్తా రోకో



**ఏ.కొండూరు, సెప్టెంబర్ 20(నవభూమి):** ఏ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామంలో విజయవాడ నుండి జగదల్పూర్ వెళ్లే జాతీయ రహదారి( ఎన్ హెచ్ 30) రోడ్డు ను గత కొన్ని సంవత్సరాల నుండి నిర్మాణం చేపట్టకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తుండటంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 10 గంటలకు రామచంద్రాపురం గ్రామంలో రాస్తారోకో జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనితో తరచూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు విస్త రణలో భాగంగా రోడ్డు బాధితు లకు నష్టపరిహారం చెల్లించి రోడ్డు నిర్మాణం చేపట్టి వాహనదారులు కష్టాలు తీర్చాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. లేనియడల అద్వాన్నంగా ఉన్న రహదారి రామచంద్రాపురం గ్రామం ప్రారంభం నుండి చివరకు తత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం నాయకులతో పాటు ప్రయాణికులు డిమాండ్ చేస్తు న్నారు. ఈకార్యక్రమంలో సిపి ఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు. పి. ఆనందరావు, ఆళ్లమిరెడ్డి పంబి వెంకటేశ్వరరావు, టి. లక్ష్మయ్య, పంది ముత్తయ్య, మరీదు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

## నారాలోకేష్‌ను కలిసిన అన్నస్వామి పల్లి టిడిపి యువనాయకుడు కుమార్ రెడ్డి

**రేణిగుంట,సెప్టెంబర్20(నవభూమి):చిత్తూరు,** తిరుపతి జిల్లాల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, అండ్ కమ్యూనికేషన్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను విమానాశ్రయం వెలుపల రేణిగుంట మండలం అన్నాస్వామి పల్లిటిడిపి యువ నాయకుడు కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా యువ నేత లోకేష్ అన్న కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అవ్వడం అదే రోజు లోకేష్ అన్న ను కలవడం మరపురాని సంఘటనని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ అన్న ఆధ్వర్యంలో లోకేష్ అన్న సైనికులుగా చంద్రన్న పాలనను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు యువ కార్యకర్తలంతా సిద్ధంగా ఉన్నామన్నారు.




## ఇది మా మంచి ప్రభుత్వం ఏ నోట విన్న అదే మాట: కన్నెబోయిన రామలక్ష్మి



**జగ్గయ్యపేట నవభూమి, సెప్టెంబర్ 20:** ఏ నోట ఉన్న ఇది తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజలు వేనోళ్ల కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నా రని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి అన్నారు. ఆమె పట్టణంలోని పదవ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు.ప్రభుత్వం రాగానే పెన్షన్ను ఇచ్చిన్ మాట ప్రకారం పెంచి ఇచ్చారని, ఉద్యోగులకు జీతభత్యాలు ప్రతినెల ఠంచన్ గా అందిస్తుందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాన్ని ఐదు లక్షల నుంచి పెంచారని, ఎన్టీఆర్ జిల్లాలో వరదలు వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు వరదల్లోనే తిరుగుతూ ప్రజలకు ఏమి కావాలో వాటిని అందించారని ఇలాంటి ముఖ్య మంత్రి దేశంలో ఉండరని ప్రజలు జేజేలు కొడుతున్నారని అన్నారు. నియోజక వర్గంలో వరదలు వచ్చినప్పుడు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య రేయింబవళ్లు శ్రమించి ప్రజలను అన్ని విధాల ఆదుకున్నారని, పట్టణాన్ని వరద ముప్పు నుంచి కాపాడా రని చెప్పారు.

## శ్రీ వెంకట మోద మాంబ కళాస్ యునియన్ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**మాడుగుల సెప్టెంబర్ 21 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ప్రతి రోజు వినాయక నవరాత్రులను పురస్కరించుకుని స్వామి వారి ప్రసాదం గా భక్తులకు గ్రామ ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాడుగుల లో శ్రీ వెంకట మోద మాంబ కళాస్ యూనియన్ వారి ఆధ్వర్యం లో ఈ నెల 22 ఆదివారం అనగా రేపు మధ్యాహ్నం 12 గంటల నుంచి వేణుగోపాల్ స్వామి వారి గుడి వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాస్ యూనియన్ సభ్యులు తెలిపారు. కావున గ్రామ పుర ప్రజలు భక్తులు యావన్మంది విచ్చేసి స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరుతున్నాం.

## పంటల నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసి చేయించుకోవాలి

### ఏవో శేషాద్రి



**కౌతాళం, సెప్టెంబర్20(నవభూమి న్యూస్ ):** మండలంలో ఖరీఫ్ సీజన్ లో పంటల నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని ఏవో శేషాద్రి సూచించారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల నమోదు కార్యక్రమం ఇప్పటికే పూర్తి అయ్యిందని, వాటికి సంబంధించిన ఈకేవైసీ ఈనెల 23వ తేదీన ముగుస్తుందన్నారు. రైతులందరూ రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈక్రాప్ బుకింగ్ మరియు ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి కావొస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కెవైసి పూర్తి చేసుకున్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం, పంటలకు గిట్టుబాటు ధర, సబ్సిడిలో విత్తనాలు లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బీజేపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల సెప్టెంబర్ 21 నవభూమి** మాడుగుల మండలం లోని మండల బీజేపీ నాయకుడు ఉండూరు రాజు ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో పరామర్శించారు. ఉండూరు రాజు తన పొలం లో వరి పొలానికి మందు కొడుతుండగా పాము కాటు వేసింది. ఆయన పాము కాటు కి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చేరారు.విషయం తెలిసిన నియోజక వర్గం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి పరామర్శించారు.ఆయనకు జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బంది కి ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కోసిగి.సెప్టెంబర్20 (నవభూమి )** పౌష్టికాహారం తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ కలుగుతుందని మంత్రాలయం నియోజకవర్గం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ నాగమణి అన్నారు.శుక్రవారంనాడు కోసిగిలోని బాలికల హైస్కూల్లో ఐసీడీఎస్ కోసిగి మండలం సూపర్వైజర్లు క్యాథాయిని విజయ్ కుమారి, నాగమణి ల ఆధ్వర్యంలో మండల స్థాయి పౌష్టికాహార మహొత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నాగమణి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ,మరియు బాలింతలు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అంగన్వాడీ సెంటర్ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.దీంతోపాటు కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుంటూ రక్త వృద్ధి అయ్యేవిదంగా చుసుకోవాలన్నారు.అలాగే బిడ్డ ఎదుగుదల పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ప్రతి ఒక్కరూ కాస్తాయిన అక్షర పరిజ్ఞానం కలిగి ఉండాలని డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు ఇస్తున్న సూచనలు పాటించాలన్నారు.అలాగే బాల్యవివాహాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేయడాన్ని వేతిరేకించాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని, బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇందులో ఇంకా గ్రామ సర్పంచ్ అయ్యమ్మ, ఆధాని ఫౌండేషన్ ప్రతినిధి విజయ్ కుమార్ హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఎంపిహెచ్ఓ శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ మేరీ అరుణ, తదితరులు పౌష్టికాహారం పై బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు విలువైన సూచనలు తెలియజేయడం జరిగింది.అనంతరం పౌష్టికాహారం కు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీడీపీఓ తోపాటు అందరూ తిలకించి ఏర్పాటు చేసిన అంగన్వాడీ కార్యకర్తలను అభినందించడం జరిగింది.ఇందులో. బాలికల హైస్కూల్ హెచ్ ఎమ్, ఉపాధ్యాయులు పిహెచ్ఎన్ కొటేశ్వరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, బాలింత మహిళలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.





## నారా లోకేష్‌కు సాదర వీడ్కోలు

**రేణిగుంట,సెప్టెంబర్20(నవభూమి):** చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,ఆర్టిజి, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు కార్యకర్తలు సాదర వీడ్కోలు పలికారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, అదనపు ఎస్పీ నాగభూషణం రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి, ఎస్ డి సి ప్రోటోకాల్ చంద్రశేఖర్, జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, పార్టీ నాయకులు శ్రీధర్ వర్మ రేణిగుంట మండల నాయకులు కార్యకర్తలు సాదర వీడ్కోలు పలికారు. ముందుగా మంత్రి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, శ్రేణులను ఆత్మీయంగా పలకరించి, మీడియాతో మాట్లాడిన అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు.









## మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ 68వ జయంతి



**గాంధీనగర్, సెప్టెంబర్20(నవభూమి):** తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి కీ"శే దేవినేని వెంకటరమణ 68వ జయంతి సందర్భంగా గాంధీనగర్ కార్యాలయంలో పార్టీ నాయకులు, మిత్రులతో కలిసి రమణ చిత్రపటానికి పూలమాలలు వేశారు . ఈ.సంధర్భంగా గన్నే మాట్లాడుతూ మెట్ట రైతాంగానికి వాటర్ స్కీం ఏర్పాటు చేసి వెంకటరమణ ఆదుకున్నారని, ప్రజానేతగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని స్మరించుకుంటూ నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్నా), ఈ కార్యక్రమం లో కరణం జగన్ మోహన్, పొన్నం రవి, రాయల ఆంజనేయులు, బి డి ప్రసాద్, గద్దె వెంకన్న, చావా నరసింహారావు, బండారుపల్లి అనిల్, మల్లెల వాసు, ఆర్ ఆర్ సూరిబాబు, మన్నే కిరణ్, మద్దినేని ప్రసాద్ (బాబాయ్ ),తాతినేని శివాజీ ,కంకణాల గౌతమ్,గుడపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాలలో కూటమి ప్రభుత్వ వందరోజుల పండుగ

### ఇది మంచి ప్రభుత్వం



**వెల్వడం, సెప్టెంబర్ 20(నవభూమి):** తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ మరియు బీజేపీ పార్టీలి కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మరియు తెలుగు దేశం పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి సుధాకర్ రావు సూచనల మేరకు గ్రామంలో కూటమి ప్రభుత్వ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కూటమి శ్రేణులు మరియు సచివాలయం సిబ్బంది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గీత ,మల్లికార్జునరావు, ఉమ ఉమామహేశ్వరరావు , నాగశాంతి మరియు కూటమి నాయకులు చీలి జమాలపురి,పగడాల ఉదయ్ బంద్రపల్లి తిరపతిరావు ,ప్రత్తిపాటి దాసు ,ప్రత్తిపాటి భరత్ కుమార్ ,కూరపాటి దాసు , యలమర్తి ఉదయ్ కిరణ్ మొండితోక ఏడుకొండలు ,యలమర్తి నాగరాజు , లేళ్ల జగదీష్ , పుచ్చకాయల చైతన్య ,ప్రత్తిపాటి రాంబాబు ,ప్రత్తిపాటి శ్రీధర్ రావు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### బిజెపి రాష్ట్ర యువ నాయకులు వెంకటాద్రి యాదవ్

**రేణిగుంట,సెప్టెంబర్20(నవభూమి):** గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర యువ నాయకులు వెంకటాద్రి యాదవ్ కోరారు.శుక్రవారం తిరుపతిలో ముఖ్యమంత్రి యాదవ సత్య కుమార్ యాదవ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయాల్లో గోమాత విశిష్టత అత్యంత ముఖ్యమైన కీలక భూమిక పోషిస్తున్నది అని గో-వంచ గవ్యము, గో వంచితము, గో పేడ, గో క్షీరము, గో పెరుగు, గో నెయ్యి, ఐదు రకాలు హిందూ ధర్మంలో అత్యంత కీలక భూమిక పోషిస్తున్నది కావున గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ప్రకటించి గో వధను నిషేధించాలని కోరారు.

## నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థుల ఉపాధి అవకాశాలకు బహుళ నైపుణ్యాలే కొలమానం

### కోడ్ నెక్స సిఈఓ పవన్



**జగ్గయ్యేపేట,నవభూమి , సెప్టెంబర్ 20:** అంతర్జాతీకరణలో భాగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు విరివిగా ఉపాధి అవకాశాలను పొందటానికి పాఠ్యాంశాలే కాకుండా బహుముఖ సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సాంకేతిక శిక్షకులు కోడ్ నెక్స సీ.ఈ.వో పవన్ తెలిపారు.స్థానిక జె ఆర్ సి- విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో నేడు జరిగిన నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి మార్గాలను చూపే శిక్షణ కార్యక్రమాన్ని జె ఆర్ సి కళాశాల చైర్మన్ రంగాపురం. నరసింహారావు ప్రారంభించారు.జగ్గయ్యపేటలో మొట్టమొదటిసారిగా విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు నేటి కంప్యూటర్ యుగంలోని నూతన నైపుణ్యాల పట్ల మరియు ఉపాధి మార్గాలను చూపించే శిక్షణను ప్రారంభించడం ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు , పెనుగొండ. వెంకట రాజీవ్ పేర్కొన్నారు .అదేవిధంగా డిగ్రీ విద్యార్థులు కూడా ఆత్మస్థైర్యంతో డిగ్రీ కోర్సులు పట్ల ఆకర్షణ పెరగడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు చాలా అవసరమని కళాశాల ప్రిన్సిపల్, వైస్- ప్రిన్సిపల్ కే. ఎన్ .రమేష్ , జే .తిరుపతిరావు మరియు వి.వి.ఎల్ నారాయణరావు,సంతోష్ పేర్కొన్నారు.

## జగ్గయ్య పేట డిపోలో నూతన ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యేపేట. నవభూమి, సెప్టెంబర్ 20:** జగ్గయ్య పేట - విజయవాడ ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రారంభం చేయడం జరిగినది. శ్రుక వారం నాడు జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. బిఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, గట్టిడి దుర్గాప్రసాద్, కళ్యాణం కృష్ణారావు, కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు,సంగెపు బుజ్జిబాబు,గింజుపల్లి వెంకట్రావు, పూసల పుల్లారావు, గాలం శ్రీను, గింజుపల్లి కృష్ణ, కావేటి కృష్ణ, తూములూరి అశోక్, హైర్ బస్ ఓనర్లు డిపో మేనేజర్ రఘురాం , అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రజిని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ చిలకా నాగేశ్వర రావు, డిపో సూపరింటెండెంట్ బి. నాగేశ్వర రావు, డిపో యూనియన్ నాయకులు పాల్గొన్నారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

